# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్   సంపుటి : 1   సంచిక : 12 గురువారం 22- 8-2024   పేజీలు : 4   వెల రూ.- 3


## జన్వాడ ఫామ్ హౌస్ లీజు మాత్రమే

- నాకు పసొంతంగా ఫామ్‌హౌజ్‌లు లేవు
- అది అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా
- మంత్రుల పామ్ హౌజ్‌ల నుంచే కూల్చివేతలు సాగాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్



2లో

## ఆదానీకి దాసోహమన్న మోడీ ప్రభుత్వం

- ఆదానీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు
- ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్న మోడీ
- నిరసనగా 22న కాంగ్రెస్ ఆందోళనలు: మధుయాష్కీ



2లో




## ట్రైనీ డాక్టర్ హత్యాచరం కేసు

వెలుగులోకి వస్తున్న కాలేజీ మాజీ చీఫ్ అక్రమాలు

అన్‌క్లెయిమ్‌డు శవాల అమ్మకం జరిగినట్లు గుర్తింపు



## రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సిఎం

యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు




### పారదర్శకంగా..

# వేగంగా... భూసేకరణ

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు

- ఏరోజుకారోజు...వివరాలు అందించాలి
- దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి
- ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్ల తదితర పనులపై ఆరా
- టిపుల్ ఆర్‌పై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

**హైదరాబాద్,ఆగస్ట్21మనవెలుగు.** ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా

మిగతా 2లో

## రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకం

- రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ
- ప్రభుత్వం అర్థసత్యాలు, అసత్యాలను చెబుతోంది
- మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది
- ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,ఆగస్ట్21 మనవెలుగు** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ





విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్థసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ..గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించు




ఆర్‌బిఐ గవర్నర్

## శక్తికాంత్‌దాస్‌కు ఉత్తమ ర్యాంక్



2లో

సత్తాకు ఇది నిదర్శనమని... అభినందించిన ప్రధాని మోడీ

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 22 ఆగస్టు 2024

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో దరఖాస్తుల ఆహ్వానం




నాగిరెడ్డి పేట్, ( మన వెలుగు ) ఆగస్టు 21 :
అగ్రికల్చర్ లేదా ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో టియస్ - పాలిసెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు లేదా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన మరియు తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులందరూ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నందు అగ్రికల్చర్,
ఆర్గానిక్ అగ్రికల్చర్ మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమాలో కోర్సులలో ప్రవేశం కొరకు చివరి వాక్-ఇన్ కౌన్సెలింగ్ ఈ నెల 24న శనివారం ఉదయం 10:30 నిమిషాలకు ఎగ్జామినేషన్ సెంటర్ ఎదురుగా, వాటర్ టెక్నాలజీ సెంటర్, పిజెటియస్ ఏయు క్యాంపస్, రాజేంద్రనగర్, హైదరాబాద్ నందు నిర్వహించబడుతుందని, అభ్యర్థులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ పాలిటెక్నిక్ మల్తూమ్మెద కళాశాల ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# లబ్ధిదారులకు ఎల్వోసిలు అందజేసిన ఎమ్మెల్యే



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 21 :
పట్టణంలోని 39వ వార్డు వాణి నగర్ కు చెందిన శ్రీనివాస్ తుంటి ఎముక సమస్యతో బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు సమిండ్ల శ్రీనివాస్ వారి ఆర్థిక పరిస్థితి గురించి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసిని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శ్రీనివాస్ కు అందజేశారు. అనంతరం 13వ వార్డు సలేమా గార్డెన్స్ వాడకు చెందిన మహమ్మద్ ఆసిఫ్ నేత్ర సంబంధిత నరాల సమస్యతో బాధపడుతూ,శస్త్ర చికిత్స చేసుకొనే పరిస్తితి లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 2 లక్షల 65 వేల రూపాయలు విలువగల ఎల్ఓసిని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆసిఫ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోడ్ల జగదీష్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ధూమాల రాజ్ కుమార్,యం ఏ షకీర్,ఫిరోజ్, జమీల్, తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఐ



మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 21 : ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని హై స్కూల్ లో మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహింపట్నం ఎస్ఐ అనిల్ విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నా వివిధ రకాల సైబర్ నేరాలపై అవగాహన కలిపిస్తు, వాటి నుండి ఎలా రక్షించుకోవలో తెలిపారు. అనంతరం గంజాయికి అలవాటు పడకూడదని, గంజాయికి అలవాటు పడితే వాటి వాళ్ళ వచ్చే అనర్థాల గురించి విద్యార్థులకు సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ అనిల్ వివరించారు.

# ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా రాకెట్ల దాడి

బీరుట్: ఇజ్రాయెల్‌పై లెబనాన్ కేంద్రంగా పనిచేసే మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లా ప్రతీకార దాడులు ఆగడం లేదు. ఇజ్రాయెల్‌లోని లక్ష్యాలపై హెజ్బొల్లా రాకెట్లతో విరుచుకుపడుతోంది.ఇటీవలే ఇజ్రాయెల్‌పై సుమారు 200 రాకెట్లను ప్రయోగించిన హెజ్‌బొల్లా తాజాగా బుధవారం(ఆగస్టు21) యాభైకిపైగా రాకెట్లతో దాడులు జరిపింది.
ఈ రాకెట్ల దాడిలో గొలాన్ హైట్స్‌లో ఉన్న ఇళ్లు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఓ పక్క ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ చర్చల కోసం అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ప్రయత్నాలు జరుపుతుండగా మరోపక్క హెజ్‌బొల్లా ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి.

# విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని మంత్రికి వినతి

## గీకురు రవీందర్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్.



కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 21 :
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలములో అధిక విద్యుత్ లోడు వల్ల విద్యుత్ వినియోగ దారులు, వ్యవసాయ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ కలిసి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిగురుమామిడి మండలములో మండల కేంద్రం, బొమ్మన పెల్లి, సుందరగిరి, ఉల్లంపెల్లి గ్రామాలకు అధిక లోడుతో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం, వర్షాకాలములో బ్రేక్ డౌన్ కావడముతో వినియోగ దారులు ఇబ్బందులకు గురవుతు న్నారు. అంతేగాక చిగురుమామిడి మండల కేంద్రం నాలుగు ఫీడర్లతో సంబంధం ఉండి చిన్న చిన్న చిరు జల్లులకే కరెంట్ అంతరాయం కలుగుతుంది.ఈ సమస్యను గత 3,4 సంవత్సరాల క్రితమే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లా మన్నారు. ఇలాంటి పలు సమస్యల నివారణకు సుందరగిరి గ్రామములో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 మంజూరు చేయాలని కోరారు. సబ్ స్టేషన్ కు కావాల్సిన అనుకూలమైన స్థల సేకరణ కూడా జరిగిందని ఆయన అన్నారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ విద్యుత్ అధికారులతో ప్రతిపాద నలు తయారు చేయాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్కతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# సీనియర్ సిటిజెన్ చట్టంలో అన్ని బాధ్యతలు అధికారులవే



కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) ఆగస్టు 21 :
జిల్లా కలెక్టర్ తన జిల్లాలోని ప్రతి వృద్ధుని ఆస్తిని, ప్రాణాన్ని రక్షించి, ప్రధంగా జీవించే లాగా భద్రత కలిగించాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. వెంకటేష్ అన్నారు. బుధవారం జాతీయ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంలో స్థానిక సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో సీనియర్ సిటిజన్స్ నుద్దేశించి ప్రసంగించా రు. జిల్లాలోని ప్రతి సీనియర్ సిటిజెన్(వృద్ధుని) యొక్క ఆస్తిని, ప్రాణాన్ని సంరక్షించి మరియు గౌరవ ప్రదంగా జీవించే విధంగా అన్నివిధాలా భద్రత కలిగించవలసిన బాధ్యత అధికారాలు జిల్లామేజిస్ట్రేట్ మరియు కలెక్టర్ కే ఉన్నాయని,
ఈ విషయంలో ప్రతి సీనియర్ సిటిజెన్ నేరుగా జిల్లా మేజిస్ట్రేట్ కు వినతి పత్రం సమర్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్డిఓ ను విచారణ చేసి రిపోర్ట్ కోరుతారని. అమలు గురించి జిల్లా పోలీస్ కమీషనర్ ను ఆదేశిస్తారని. ఈ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు ఆహారం, నివాసం, వైద్యఖర్చులు మొదలగు సదుపాయాలు కలిగించవల సిన బాధ్యత వారి పిల్లలదేనని, ఈ చట్టంలో ఉన్న అంశాలకు విరుద్ధంగా ఇతర చట్టాలలో ఉన్నచో, ఈ చట్టంలో ఉన్న అంశాలు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, సీనియర్ సిటిజన్స్ చట్టం 2007 చాలా శక్తివంతమైనదని అన్నారు. ఈ విషయంలో వృద్ధులకు ఏ ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించితే పరిష్కారం సూచిస్తానని అన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ జిల్లా గౌరవధ్యక్షుడు వుచ్చిడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ సిటిజెన్స్ కు ఆరోగ్య సమస్యలుంటాయని, ఏ అధికారి నైనా సంప్రదిం చినట్లయితే, ముందుగా అవకాశం ఇవ్వాలని, తల్లిదండ్రులు పిల్లలను విసుక్కుంటే అర్థం చేసుకొని గౌరవం ఇవ్వాలి కాని ఎదురు తిరుగకూడదని అన్నారు. ఇందులో భాగంగా అధ్యక్షత వహించిన సముద్రాల జనార్దన్ రావు మాట్లాడుతూ, పోలీస్ అధికారులు, సీనియర్ సిటిజన్స్ చట్టంపై శ్రద్ధ వహించినట్లయితే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని అన్నారు.
ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవ రెడ్డి, ఉపాధ్యక్షులు మోసం అంజయ్య, ఉప్పల రామేశం, సంయుక్త కార్యదర్శులు,
రాజా చందర్, శ్రీధర్ స్వామి, కోశాధికారి చింతల సత్యనారాయణ, ఈసీ మెంబర్లు సింగిరెడ్డి లక్ష్మి, రామకృష్ణ రెడ్డి, నర్సింహారెడ్డి, మేనేజర్ జి యస్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు పనిచేయాలి

- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరేలా
- అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి
- ఆరు గ్యారెంటీల అమలులో అలసత్వం తగదు
- అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి
- రెండు నెలలకోసారి సమీక్షా సమావేశాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి, ( మన వెలుగు ) ఆగస్టు 21 :
అధికారులు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభిదంచారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ ను రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లాలో ఆరు గ్యారెంటీ లా అమలు, వివిధ శాఖల పనితీరుపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లు శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాలం పూర్తయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నాలుగు నెలలకి పార్లమెంట్ ఎన్నికలు రావడంతో అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలులో కొంత జాప్యం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్, ఇరిగేషన్, ఎక్సైజ్, రెవిన్యూ, విద్యుత్ తదితర శాఖలకు సుపీరియల్ పవర్స్ ఇచ్చిందన్నారు. ఆయా శాఖలలో అక్రమాల కు తావు లేకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ మైనింగ్ పై తెలంగాణ ప్రభుత్వం ఉక్కపాదం మోపుతుందని అధికా రు లు బాధ్యతగా వ్యవహ రించాలని మంత్రి దామోదర రాజన ర్సింహ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, విద్యా, వైద్యం, సీజనల్ వ్యాధు లు, త్రాగునీరు, రుణమాఫీ , నూతన రుణాల పంపిణీ, చేనేత కార్మికుల సమస్యలు , గృహ జ్యోతి పథకం ఆర్టిసి విద్యాశాఖ మున్సిపల్ ఎక్సైజ్ పంచాయతీ రాజ్ మిషన్ భగీరథ దేవాదాయశాఖ వనమ హోత్సవం , నిమ్జ్ భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చి ఏడు మాసాలు అయ్యిందని, ఏడు మాసాల నుంచి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించాలని, అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన వెంటనే ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నా మన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలుకు అధికారులు ప్రతి నెల లేదా రెండు నెలలకోసారి సమీక్ష నిర్వహించుకుని ప్రభుత్వం నుంచి ప్రజలకు ఏమేమి అందిస్తున్నాం..ఇంకా ఏమేమి అందించాలని శాఖల వారీగా మినిట్స్ రాసుకుని అమలు చేయాలని సూచించారు. అంతే కాకుండా అక్రమ మైనింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుం టామని దాని కోసం జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. అక్రమ మైనింగ్ తో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పనితీరుపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేవాలయ భూములలో దేవాలయాల ఉపయోగపడే విధంగా అవసరమైన మొక్కలను పంపిణీ చేసి నాటించాలన్నారు దేవాదాయ శాఖకు చెందిన భూములు ఆక్రమణలకు కాకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దేవాదాయ భూములను సర్వే జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లే బాధ్యత అధికారుల ది అని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అర్హులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలోటీజీఐడిసీ చైర్మన్ నిర్మాలా జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మానిక్ రావు, సంజీవరెడ్డి, డీసీసీబీ అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 22 ఆగస్టు 2024

# వెంకటేశ్వర విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) ఆగస్టు 21 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీదేవి విక్షైన ఆంజనేయ నూతన ద్వారపాలక రాజగోపుర శిఖర విమాన వెంకటేశ్వర విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ లు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రాలు కప్పి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ... స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తాను వేములవాడ దేవస్థానం కమిటీ చైర్మన్ గా ఈ ఆలయ అభివృద్ధి కోసం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో వెంకట ేశ్వర ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకపోవ డమే కాకుండా ఆలయాన్ని పట్టించుకున్న నాధుడే లేకుండా పోయారన్నారు

మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ప్రోత్బలంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఆలయ విషయాని తెలియజేయగా వెంటనే నిధులు మంజూరు చేయడమే జరిగింది అందులో భాగంగానే ఇప్పుడు ఈ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్ట డం జరుగుతుందని ఆలయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, ఆలయ ఈవో విక్రమ్ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, వైద్యులు డాక్టర్ అనుప్ రావు, వెంకటేశ్వర దేవాలయ మాజీ అధ్యక్షులు పుప్పాల ప్రభాకర్, ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సిం హాచారి, శ్రీనివాసాచారివేద బ్రాహ్మణ భాగవత ములుచక్రపాణి, మధుసూదనాచార్య తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలి

## డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంతన్





ఆర్మూర్, ( మన వెలుగు ) ఆగస్టు 21 :
ప్రభుత్వ విద్యా రంగంలో మౌలిక సమస్యలు పరిష్కరించి విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంతన్ డిమాండ్ చేశారు. బుధవారం మోర్తాడ్ ఏర్గట్ల మండలాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలను పర్యటించి సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు వెంటనే స్థానిక జిల్లాలకు బదిలీ చేసి న్యాయం చేయాలని, పిఆర్సి జూలై 2023 తో గడువు ముగిసినందున వెంటనే రిపోర్టులు తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించాలని, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల ను సబ్స్టిట్యూట్ తో సంబంధం లేకుండా విడుదల చేయాల ని, మరియు గత పదోన్నతులలో జరిగిన అక్రమాలపై విచార ణను త్వరితగతిన పూర్తి చేయాలని అన్యాయానికి గురైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా, జిల్లా అధ్యక్షులు ఎం బాలయ్య మాట్లాడు తూ... దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని చెల్లింపులు జరపాలని, 398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీసును గుర్తించి ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మరియు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న మొదటి మూడు తరగతులను అంగన్వాడీలో విలీనం చేయాలని ప్రతిపాదనలు విరమించుకోవాలని, గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు నిర్వహించాలని, గత రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను నియమించకపోవడం వల్ల విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని తక్షణమే ఎంఈఓ తో పాటు డిప్యూటీ డివో పోస్టులను భర్తీ చేయాలని తద్వారా విద్యారంగ ప్రతిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభ్య త్వ నమోదు కార్యక్రమంలో దాసు,రాసరి పెంటన్న,షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు




కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 21 :
పద్మ విభూషన్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా, అఖిల భారత మరియు తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ నాయకులు వోడ్నాల రాజు ఆధ్వర్యంలో, మనోవికాస్ మానసిక వికలాంగుల, పాఠశాల, కరీంనగర్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా, తెలంగాణా రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు, వేల్పుల వెంకటేష్ , ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, కోడూరి హరికృష్ణ గౌడ్ , కరీంనగర్ 9 వ డివిజన్ కార్పొరేటర్ జంగిలి ఐలందర్ యాదవ్ , పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. బుధవారం చిరంజీవి జన్మదినోత్సవ సందర్భంగా కరీంనగర్ లోని మానో వికలాంగుల పాఠశాలలో ముందస్తుగా కేక్ కట్ చేసి అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. విద్యార్థులు ఆయన మీద అభిమానంతో పిల్లలు డ్యాన్స్ చేసి అభిమానం చాటుకున్నారని. వారికి ముందు ముందు తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత తరుపున వారి సమస్యలను చిరంజీవి మరియు ఉపాసన దృష్టికి తీసుకెళ్ళి భవిష్యత్తులో మా వంతు సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్ర్యమంలో ప్రిన్సిపాల్ ఉమారాణి, మెగా అభిమానులు టెక్నో శ్రీధర్ , కొరియోగ్రాఫర్,చొక్కరపు చంద్రం, కట్ట రమేష్ కొరియో గ్రాఫర్ ,సీనియర్ న్యాయవాది , మ్యాదరి శ్రీనివాస్, దరూర్ , ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్ నాయకులు ఎండీ పాషా, గాలిపెల్లి కుమార్,నరేష్,దిలీప్, మదు,నాగరాజు,కిరణ్ , జిల్లా ఉపాధ్యక్షులు, నాగుల శ్యాం గౌడ్ లు పాల్గొన్నారు.

# అధికారం పోవడంతో కేటిఆర్ కు ఆత్మ న్యూనత వ్యాధి సోకింది

- ఋణమాఫీ పై ఏముఖం పెట్టుకొని ధర్నాలు చేస్తారు
- మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టినందుకు ఏసిపికి ఫిర్యాదు
- కేటిఆర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్



కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగష్టు : 21 అధికారం పోవడంతో కేటిఆర్ ఆత్మ న్యూనతతో బాధ పడుతున్నాడనీ అప్పుడప్పుడు తుపాకి రామునిలా మాట్లాడుతున్నాడని అది ఎక్కువైతే అమెరికా అధ్యక్షున్ని అవుతా అని ప్రపంచానికి రాజుని నేనే అనే ప్రమాదం ఉందని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని అనడం అందులో భాగమే అని నరేందర్ రెడ్డి అన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే డిస్కో డ్యాన్సులు,బ్రేక్ డ్యాన్సులు చేసుకోండని అనడం ఎంతో ప్రజాదరణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చీప్ ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ నాయకులు డిల్లీ గులాములు అని ఎక్స్ లో పోస్టు పెట్టడం వీటన్నిటి వల్ల ఎంతో మంది మనోభావాలు దెబ్బతిన్నాయని వెంటనే కేటిఆర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు విషయంలో వివాదాస్పద వాఖ్యలు చేయడాన్ని ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తరిమి కొడుతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఒకే ఒక్క సారి ఇరవై అయిదు వేల రుణమాఫీ చేసిన వాళ్ళు ఏ ముఖం పెట్టుకొని రుణమాఫీ పై ధర్నాలు చేస్తారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,సమద్ నవాబ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య, ఎండి చాంద్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్, లయక్,జీడి రమేష్,షబానా మహమ్మద్, మెరాజ్,ద సుదర్శన్,శిరీష్,కొట్టె ప్రభాకర్,మెతుకు కాంతయ్య, ముల్కల కవిత,తిరుమల, మహాలక్ష్మి, హసీనా,జ్యోతి రెడ్డి,రజితా రెడ్డి,అష్రఫ్, ఖలీల్, రాజ్ కుమార్,పెద్దిగారి తి ర ు ప తి , ేష ెపా న్న , బ షీ ర్ , జి ల క ర రమేష్,ఆంజనేయులు,ఇమ్రాన్,యోన,హనీఫ్,బషీర్,కీర్తి కుమార్ తది.తరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా బొత్స ప్రమాణం

## మండలిలో విపక్ష నేతగా నియామకం

## సమస్యలపై పోరాడుతామన్న బొత్స

అమరావతి,ఆగస్ట్21 వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తన చాంబర్‌లో బొత్సతో ప్రమాణం చేయించారు. ఆ వెంటనే బొత్సను మండలిలో విపక్షనేతగా ప్రకటించారు. దీంతో ఆయన ప్రతిపక్ష నేత పాత్రను పోషించనున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. మా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకం పెట్టి నాకు ఈ అవకాశం ఇచ్చారు. శాసనసభ, శాసన మండలి లో ప్రజల కోసం నిలబడతాం. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చెయ్యాలి. మేము ప్రజల గొంతుకగా సభలో వ్యవహరిస్తాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించిన ప్పుడు ఢిల్లీ వెళ్లి నిరసన తెలిపాం. రాష్ట్రంలో జరుగుతున్న దమనకాండను దేశానికి చాటి చెప్పాం తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష పడాలి. కేసులు పెడుతున్నారు.. ఎట్టుకొనివ్వండి. ప్రభుత్వం లో వాళ్లే ఉన్నారు కదా. విచారణలు ఏం చేస్తారో వాళ్ళ ఇష్టం అని అన్నారు. శాసనసభ ప్రారంభమై ఎన్నాళ్లు అయ్యిందని.. ఇప్పటికి ఒక సభే అయ్యింద కదా అని అన్నారు. ఇంతలోనే ఎమ్మెల్యేలు రావడం లేదు అంటే ఎలా అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నో వాగ్ధానాలు చేసిందని.. వాటిని నెరవేర్చలనేది తమ అభిప్రాయమన్నారు. ఎవరి మీదో బురదజల్లాలనేది తమ అభిమతం కాదన్నారు. 75 రోజులు అయ్యింది వారు వచ్చి... వారికి టైము ఇవ్వాలిగా అని అన్నారు. విశాఖ రాజధాని అనేది వైసీపీ పార్టీ విధానమని.. ఈ క్షణం వరకూ దాన్ని కొనసాగిస్తామా? లేదా? అనేది పార్టీ చెబుతుందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు 11మందిలో 7 గురు ప్రత్యేక గ్రూప్‌గా ఏర్పడుతారు అన్న ప్రశ్నకు బొత్స సమాధానం దాటవేశారు. ఆ స్పెక్యులేషన్‌కు తాను సమాధానం చెప్పలేను.. నాకు జోతిష్యం రాదని పేర్కొన్నారు. రెండు నెలల్లో కూటమి ప్రభుత్వం గురించి ఓ అభిప్రాయానికి ఎలా రాగలమని అన్నారు. పరిస్థితులు తెలిసే వాగ్దానం చేశారు కనుక నెరవేర్చాలి అనుకుంటున్నానన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం మన ఒక్క రాష్ట్రంలోనే ఉందా అని అన్నారు. ఢిల్లీకి రాష్ట్రంలోని శాంతిభద్రతలు దౌర్జన్యాలు దమనకాండలపై వెళ్లామని చెప్పుకొచ్చారు. 'కేసులు అధికారులపైనా, నాపైన పెడతారా అనేది నేను మాట్లాడను. తప్పు చేసిన వారికి శిక్షపడాల్సిందే. విద్యాశాఖలో చిక్కిలు, ట్యాబ్‌లు, సింగిల్ ఆర్డర్ జీవోల విషయంలో ఎంక్వైరీ వద్దంటే మానేస్తారా? చేయమంటే చేస్తారా? ఏదైనా చేసుకుంటే చేసుకోండి. తప్పుంటే శిక్షించండని అన్నారు. 'నాపై ఎంక్వైరీ వేస్తామంటే ఏమంటారు అని అడిగిన ప్రశ్నకు నేను వద్దంటాను... మానేస్తారా' అంటూ ఎదురు ప్రశ్న వేశారు బొత్స. పరిస్థితిలు ఎప్పుడు ఒకేలా ఉండవు అంటూ బొత్స వేదాంతం చెప్పుకొచ్చారు. అంతకు ముందు.. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని బొత్స మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సను జగన్ అభినందించారు. జగన్ ని కలిసిన వారిలో మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు పలువురు ఉన్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. కూటమి కుట్రలు చేసి అభ్యర్థిని నిలబెడదామని భావించినప్పటికీ.. వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ఉండడం.. ఆ పార్టీ అధినేత జగన్ దిశానిర్దేశంతో ఆ పార్టీ నేతలంతా ఏకతాటిపై నిలబడి బొత్సను గెలిపించుకున్నారు. మూడేళ్లపాటు బొత్స ఎమ్మెల్సీగా కొనసాగనున్నారు. ఎమ్మెల్సీ బొత్సను అభినందించిన వైఎస్ జగన్ ఆయనను మండలిలో విపక్ష నేతగా నియమించారు.

# ఒక్క రాత్రిలోనే కలలన్నీ కల్లలయ్యాయి

తమ కూతరు డాక్టర్ కావాలన్న ఆశలు అడియాశలు
హత్యాచార డాక్టర్ తల్లిదండ్రుల ఆవేదన

కోల్‌కతా,ఆగస్ట్21కోల్‌కతాకు చెందిన వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనతో యావత్ దేశం మరోసారి ఉలిక్కిపడింది. అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి చంపినట్లు వెలుగులోకి వస్తుండటం ప్రతి ఒక్కర్నీ కలచివేస్తోంది. ఈ క్రమంలో బాధితురాలి తల్లిదండ్రుల వేదన కన్నీటిని తెప్పిస్తోంది. ఓ వార్తాసంస్థతో బాధితురాలి తండ్రి మాట్లాడుతూ.. తమది నిరుపేద కుటుంబమని, అయినప్పటికీ డాక్టర్ అయ్యేందుకు తమ కూతురు ఎంతో శ్రమించిందన్నారు. చదువే లోకంగా బతికిందని.. కానీ, చివరకు ఒక్క రాత్రిలోనే కలలన్నీ చెదిరిపోయాయని వాపోవడం హృదయాలను కదిలిస్తోంది.డాక్టర్ అయ్యేందుకు ఆమె ఎంతో కష్టపడింది. చదువే లోకంగా బతికింది. చివరకు ఆమె అనుకున్నది సాధించడంతో ఎంతో సంతోషించాం. వైద్యవృత్తితో ఎంతోమందికి సహాయం చేయవచ్చని తమతో చెప్పింది. కానీ, ఇప్పుడేం జరిగిందో చూడండి. కలలన్నీ ఒక్క రాత్రిలోనే చెదిరిపోయాయి. విధుల నిర్వహణ కోసం ఆమెను పంపిస్తే.. ఆస్పత్రి మాత్రం తమకు విగతజీవిగా అప్పగించింది. మా పని ముగిసిపోయింది. మా అమ్మాయి ఇక తిరిగి రాదు. ఆమె స్వరాన్ని, చిరునవ్వునూ నేనెప్పటికీ వినలేను. మేం ఇప్పుడు చేయగలిగేది ఆమెకు న్యాయం జరిగేలా చూడటమే అని ఓ అంతర్జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైద్య విద్యార్థిని తండ్రి
వాపోయారు. మరోవైపు హత్యాచార ఘటనలో నిందితుడైన సంజయ్ రాయ్ వ్యక్తిగత జీవితంలోనూ క్రూరంగా ప్రవర్తించేవాడని తెలుస్తోంది. అతడికి, భార్యకు మధ్య సత్సంబంధాలు లేవని వెల్లడైంది. గర్భందాల్చిన తన కూతురిపై కొంత కాలం క్రితం అతడు చేయి చేసుకున్నాడని, దాంతో ఆమెకు గర్భస్రావమైనట్లు సంజయ్ రాయ్ అత్త వెల్లడించారు.